అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 16 డిసెంబర్ 2023 పేజీలు : 04

రాప్తాడు అభివృద్ధికి పరిటాల కుటుంబమే అడ్డంకి

- ఎన్నికల్లోపు తోపుదుర్తి రిజర్వాయర్ పనులు ప్రారంభిస్తాం
- నా జనం కోసం నా సంపాదన అంతా ఖర్చు పెడతా
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి పరిటాల కుటుంబం ప్రధాన అడ్డంకిగా మారిందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. నగరంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో 33 రోడ్ల నిర్మాణానికి టిడిపి హయాంలో పరిటాల కుటుంబ సన్నిహితులు టెండర్లలో పాల్గొని పనులను ప్రారంభించి అర్ధాంతరంగా ఆపేశారన్నారు. ఆ పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఆ పనులు రద్దు చేసే అవకాశం కూడా లేకపోవడంతో వారితోనే చేయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వాటిని మెరుగు పర్చుతూ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రోడ్లు కూడా వేయించలేకపోతున్నారని అసత్య ప్రచారంచేయిస్తున్నారని ఆరోపించారు. ఆయా రోడ్ల విషయంలో వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను ఆయా గ్రామాల పరిధిలో ఇంటింటికీ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా నియోజకవర్గంలో 100 రోజుల్లో 100 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను, డ్రైనేజీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దీంతోపాటు తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణకు నిధులు విడుదల కావాల్సి ఉందని ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైతే నిర్వాసితులకు తమ సొంత నిధులను అందించి అయినా ఎన్నికల్లోపు తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణపు పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పేరూరు డ్యాంకు తమ హయాంలోనే నీళ్ల తీసుకొచ్చామని, లోకేష్ పాదయాత్ర వల్ల ఈ ఏడాది పేరూరు డ్యాంకు నీళ్ల రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తాను ఈ ప్రాంతంలోనే జన్మించానని, తాను మరణిస్తే రాప్తాడు నియోజకవర్గంలోనే కణణం చేస్తారని ఆ ప్రాంత ప్రజల కోసం తాను సంపాదించిన ప్రతి రూపాయిని ఖర్చు పెడతానని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో తాను రాప్తాడు నుంచి పోటీ చేస్తానని, రాప్తాడు నుంచి గెలుపొంది మరోమారు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

తక్కువ నీటితో సాగయ్యే పంటలవైపు రైతులు మొగ్గు చూపాలి

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ప్రస్తుత కరువు పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేసేలా రైతులకు తెలియచేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిసిసిబి చైర్‌పర్సన్ లిఖిత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్‌లో జూన్ నుండి సెప్టెంబర్ వరకు నైరుతి రుతుపవనాల వల్ల వర్షాలు తక్కువగా కురవడంతో జిల్లాలో మైనస్ 22 మిల్లీమీటర్ల వర్షపాతం తక్కువగా నమోదైందని, అక్టోబర్ నుండి ఈ నెల 14వతేదీ వరకు మైనస్ 35.5 మిలీ మీటర్ల వర్షపాతం తక్కువగా నమోదు అయిందన్నారు. జిల్లాలో ప్రస్తుత పరిస్థితుల్లో పంటల పరిస్థితిపై అధికారులు అంచనా వేయాలన్నారు. రైతులకు, అధికారులకు మధ్య ఎలాంటి సమాచారలోపం వుండరాదన్నారు. రబీలో ఈ క్రాప్ బుకింగ్ చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో మండలాల వారిగా సమావేశం నిర్వ హించి రైతులకు ఈ క్రాప్ విషయంపై తెలియచే యాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తగా ఎరువులు సరఫరా చేయాలన్నారు. పాత స్టాక్ కొత్త ధరలు వసూలు చేయరాదని, పాత స్టాకు పాత ధరే వసూలు చేసేలా ఉన్నతాధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. కరువు పరిస్థితుల్లో ఉపాధి హామి పథకం కింద కూలీల సంఖ్యను మరింత పెంచాలన్నారు. నేషనల్ లైఫ్ స్టాక్ మిషన్ పథకం కింద రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం డిసిసిబి చైర్‌పర్సన్ లిఖిత మాట్లాడుతూ నేషనల్ లైఫ్ స్టాక్ మిషన్ కింద రైతులకు విరివిగా అవగాహన కల్పించాలన్నారు. డిసిసిబి బ్యాంకు నుండి కూడా ఈ పథకం కింద రుణాలు ఇవ్వడం జరుగుతుందని, ఈ విషయమై ఆయా శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

వ్యవసాయశాఖ జెడి ఉమామ హేశ్వరమ్మ మాట్లాడుతూ జిల్లాలో 31 మండలా లకు గాను 28 మండలాలను కరువు మండలా లుగా ప్రకటించడం జరిగిందని కేంద్ర కరువు బృందం కూడా జిల్లాలో పలు చోట్ల పంటలను పరిశీలించడం జరిగిందన్నారు. వర్షాభావం నేపథ్యంలో రాబోయే రోజుల్లో నీరు బోర్లలో కూడా తగ్గిపోయే అవకాశం వుందని, తక్కువ నీటితో సాగయ్యే చిరుధాన్యాల పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్స హించాలన్నారు. పంటల సాగు కన్నా నీటిని తాగేందుకు ఉపయోగించు కోవాలని సూచించాలన్నారు. జిల్లాలోని రైతు భరోసా కేంద్రాల్లో అవసరమైన ఎరువులు అందు బాటులో వున్నాయన్నారు. జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు ఆలుమూరి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డిలు మాట్లాడుతూ వర్షాభావంతో భూగర్భజలాలు తగ్గిపోతున్నాయని సాగుచేసిన పంటలను కాపాడుకునేందుకు పలువురు రైతులు ట్యాంకర్లు పెట్టి నీటిని తోలుతున్నారని వారిని ఆదుకోవాలని వారు కోరారు.

ఈ సమావేశంలో సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, ఉద్యానశాఖ డిడి రఘునాథరెడ్డి, ఫిషరీస్ శ్రీనివాసులునాయక్, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, ఎల్‌డిఎం సత్యరాజ్, డిఎస్‌ఒ శోభారాణి, జిల్లా సరికల్చర్ అధికారి ఆంజనేయులు, రేకులకుంట ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త సహదేవరెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎడి వివేకానందస్వామి, మార్క్‌ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ఆత్మా పిడి మద్దిలేటి, ఏపి ఆగ్రోస్ డిఎం చంద్రబాబు, నాబార్డ్ డిడిఎం అనురాధ, డిసిఒ ప్రభాకర్‌రెడ్డి, ప్రోగ్రెసివ్ రైతులు సుబ్బారెడ్డి, రామరంగారెడ్డి, ఏపిసీడ్స్ డిఎం ధనలక్ష్మి, మార్కెటింగ్ ఎడి చౌదరి, ఎడిఎలు, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు, సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంపై సిపిఐ కన్ను

- టిడిపి, జనసేన పొత్తుతో కె.రామకృష్ణ బరిలో దిగనున్నారా.. - అనంతపురం, కళ్యాణదుర్గం స్థానాలపై ప్రయత్నాలు

కె.రామకృష్ణ

డి.జగదీష్

సిపిఐ గుర్తు

అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రస్థాయిలో టిడిపి, జనసేన పార్టీలతో సిపిఐ పొత్తు పెట్టుకుని అనంతపురం జిల్లా నుంచి సిపిఐ తరపున బరిలో దిగాలని సిపిఐ నేతలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు కమ్యునిస్టులకు అడ్డాగా గుర్తింపు ఉన్న అనంతపురం జిల్లా నుంచే ప్రస్తుతం కూడా ఆ పార్టీ అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగాలని యోచిస్తున్నారు. టిడిపి, జనసేన పొత్తుకుదిరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. టిడిపి నేతలతో సిపిఐ నేతలకు మంచి సంబంధాలు, అవగాహన ఉంది. వైసీపీ ప్రభుత్వ విధానాలను సిపిఐ మొదటి నుంచి వ్యతిరేకిస్తూ, ఉద్యమాలు కూడా చేస్తూ వస్తోంది. అదే సమయంలో టిడిపితో మద్దతుగా పలు కార్యక్రమాలను సిపిఐ నేతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సిపిఐ పొత్తుపెట్టుకుని ఎన్నికల బరిలోకి వెళ్లినట్లే రాబోయే ఎన్నికల్లో ఏపిలో కూడా టిడిపితో పొత్తు పెట్టుకుని సిపిఐ ఎన్నికల బరిలోదిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అందులో భాగంగా అనంతపురం జిల్లాలో అనంతపురం లేదా కళ్యాణదుర్గం శాసనసభస్థానం, గుంతకల్లు శాసనసభ స్థానాలను టిడిపి జనసేన పొత్తులో భాగంగా తమకు కేటాయించాలని సిపిఐ అడిగే అవకాశం ఉంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విజయవాడ కేంద్రంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇటీవల కాలంలో అనంతపురంపై ఫోకస్ పెట్టారు. ఇటీవల మాజీ ఎఎస్ఎఫ్ లీడర్లను మాజీ సిపిఐ లీడర్లను కమ్యునిస్టు సానుభూతి పరులతో కూడా సిపిఐ నేతలు ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలియవచ్చింది. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, పార్టీ బలోపేతం చర్యలు విస్తృతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఇటీవల అనంతపురంలోజరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆదేశాలు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం అసెంబ్లీ స్థానం నుంచి గతంలో కె.రామకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ సత్సంభంగాలతో అనంతపురం నగరంలో వివిధ వర్గాలతో పరిచయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సిపిఐ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ వస్తోంది. 1985లో టిడిపితో పొత్తులో భాగంగా సిపిఐ తరుపున కె.రామకృష్ణ పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి బి.నారాయణరెడ్డిపై గెలుపొందారు. ఆ ఎన్నికల్లో రామకృష్ణకు 68,294 ఓట్లు రాగా, బి.నారాయణరెడ్డికి 45,930 ఓట్లు వచ్చాయి. 1996, 98లో టిడిపి పొత్తులో భాగంగా సిపిఐ అనంతపురం లోక్ సభ నుంచి పోటీ చేసింది. 1996లో అనంతపురంపార్లమెంట్‌కు సిపిఐ అభ్యర్థిగా అడ్వకేట్ రంగప్ప పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన అనంత వెంకటరామిరెడ్డి 78,859 ఓట్లతో గెలుపొందారు. 1998 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభ స్థానం నుంచి సిపిఐ అభ్యర్థిగాపోటీ చేసి కె.రామకృష్ణపై కాంగ్రెస్ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి 82,398 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ విధంగా అనంతపురం అసెంబ్లీలోనూ, అనంతపురం లోక్ సభ స్థానానికి కె.రామకృష్ణ పోటీ చేశారు. కళ్యాణదుర్గం, గుంతకల్లు కొన్ని సందర్భాల్లో సిపిఐ పోటీ చేసి మంచి ఓట్లు తెచ్చుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టిడిపి, జనసేన కూటమితో ఆంధ్రప్రదేశ్‌లో పొత్తుకుదిరితే అనంతపురం లేదా కళ్యాణదుర్గం స్థానం నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. గుంతకల్లు శాసనసభ స్థానం నుంచి సిపిఐ తరపున పోటీ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ ఆశలు పెట్టుకున్నాడు. గుంతకల్లు ప్రాంతానికి చెందిన జగదీష్ గుంతకల్లు ప్రాంతంలో పార్టీ తరుపున వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. గుంతకల్లుప్రాంత నాయకులతో వ్యాపార వర్గాలు, కార్మిక వర్గాలతో సంబంధాలు ఉన్నాయి. ఇందులో భాగంగా రాబోయే రోజుల్లో టిడిపి, జనసేన కూటమితో సిపిఐ పొత్తుకుదిరితే అనంతపురం, కళ్యాణదుర్గం స్థానాన్ని గట్టిగా అడిగే అవకాశం ఉంది. కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో టిడిపిలో రెండు వర్గాలు నువ్వానేనా అని పోటీపడుతున్నాయి. ఒకరికిస్తే ఒకరికి కోపం అన్నరీతలో ఎవరికీ లేకుండా సిపిఐకి కేటాయించినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. అనంతపురం అర్బన్‌స్థానంలో సిపిఐతోపాటు జనసేన పార్టీ కూడా పొత్తులో భాగంగా అడిగే అవకాశం ఉంది. జనసేన పార్టీ నుంచి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టిసి.వరుణ్ తదితరులు ఆశిస్తున్నారు. జనసేన తరుపున టిడిపి యువనాయకుడు జెసి పవన్‌రెడ్డి కూడా బరిలో దిగాలని ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అనంతపురం అర్బన్ సీటుపై అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, అర్బన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్ మురళీ తదితరులు ఆశిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సిపిఐతో టిడిపి, జనసేన కూటమి పొత్తు కుదిరితే ఏ స్థానాలు కేటాయిస్తారన్నది చర్చనీయాంశంగా మారింది.

విప్ కాపు దౌర్జన్యాలపై విచారణ జరపండి.... ఎస్పీని కోరిన కాలవ

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి శాంతి, భద్రతలకు పెను సవాలుగా మారాడని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు ,మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. శుక్రవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్‌ను కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ప్రమేయంతో జరిగిన పలు నేరాల్లో అసలు నింది తులను అరెస్టు చేయడం లేదన్నారు. నాలుగున్నరేళ్లలో అతని అవినీతి అక్రమాలను ప్రశ్నించిన వారిపై పాశవికంగా దాడులు చేయించాడన్నారు. చట్టబద్ధంగా వ్యాపారాలు చేసుకునే వారిని బెదిరించి, వాటిని బలవంతంగా గుంజుకోవాలని కుట్రలు సాగించాడన్నారు. ప్రజలిచ్చిన అధికా రాన్ని తన అక్రమ సంపాదనకు దుర్వినియోగం చేస్తున్నాడన్నారు. ప్రశాంతమైన రాయ దుర్గం ప్రాంతంలో అలజడులు చేయించి వ్యాపారులను బెదిరించి భయానక వాతావరణాన్ని సృష్టించాడన్నారు. కాపు రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత సీనియర్ జర్నలిస్టు ఆవుల మనోహర్ పై 25- 08- 2019న రాయదుర్గం పట్టణంలోనే పట్ట పగలు దాడి చేయించాడని పేర్కొన్నారు. తీవ్ర గాయాలపాలైన బాధిత జర్నలిస్టు తనపై జరిగిన దాడికి ఎమ్మెల్యేనే కారణమని పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. అతనిపై దాడికి పాల్పడిన వారెవరో రాయదుర్గంలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. అయినా పోలీసులు ఈ కేసులో ఇంతవరకు ముద్దాయిలను అరెస్టు చేయలేదని, ఎమ్మెల్యేను విచారించలేదని తెలిపారు. బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు కొండ ఎమ్మెల్యే కాపు దోపిడికి కేంద్రంగా మారిందన్నారు. అనుమతి లేకుండా పెద్ద ఎత్తున బ్లాసింగులు జరుపుతూ క్వారీని నడుపుతున్నాడన్నారు. 11-10-2019న తేదీన సదరు క్వారీలో జరిపిన బ్లాస్టింగుల వల్ల నేమకల్లు ప్రజలు బెంబేలెత్తి, వాటికి కారకులైన ఆర్గురు వ్యక్తులను, పేలుళ్లకు ఉపయోగించిన యంత్రాలను పోలీసులకు అప్పజెప్పారన్నారు. రాజకీయాలకతీతంగా ఊరంతా ఒక్కటై పోలీసు స్టేషను వద్ద ఆందోళన కూడా చేశారన్నారు. మొదట్లో కేసు నమోదు కాలేదని, ప్రజల నుంచి ఒత్తిడి పెరగడంతో నెల తరువాత 14-11-2019న తూతూ మంత్రంగా ఎఫ్ఐఆర్ నెం. 119/19నమోదు చేశారన్నారు. అయినా తదుపరి చర్యలు శూన్యమన్నారు. ఎమ్మెల్యే అక్రమ బ్లాస్టింగులను బయటపెట్టారన్న కక్షతో ఆ గ్రామానికి చెందిన అయిదుగురు వ్యక్తులపై బళ్ళారి రూరల్ పోలీసుస్టేషనులో ఎస్సీ,ఎస్టికేసును కాపు పలుకుబడితో పెట్టించాడన్నారు. రాయదుర్గం రూరల్ మండలంలోని చదం గ్రామ సమీపంలో గణేష్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఒమహిళ నిర్వహిస్తున్న క్రషరును దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని ఎమ్మెల్యే ప్రయత్నించాడన్నారు. అందులో భాగంగా 19-01-2021వ తేదీ రాత్రి బళ్ళారికి చెందిన రౌడీలనుపంపి క్రషరులో పనిచేస్తున్న కార్మికులను విచక్షణా రహితంగా కొట్టించాడన్నారు. సుమారు 30మంది రౌడీల దాడిలో క్రషర్‌వద్ద పలు వాహనాలు ధ్వంసంకాగా ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారన్నారు. దీనిపై సదరు క్రషర్ యజమాని స్వయంగా జిల్లా ఎస్పిని కలిసి ఫిర్యాదు చేశారన్నారు. ఇంత జరిగినా నాన్ బెయిల బుల్ సెక్షన్లు పెట్టకుండా కొంత మంది గ్రామ వైసి పి నాయకులతో కూడా ఫిర్యాదు తీసుకొని అప్పట్లో ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారన్నారు. తర్వాత ఇటీవల లోక్అదాలత్‌లో రాజీ కుదిర్చినట్లు తెలుస్తోందన్నారు. ఎమ్మెల్యే కుటుంబం ప్రత్యక్ష ప్రమేయంలో జరిగిన ఈ సంఘటనను పోలీసులు సీరియస్‌గా తీసు కోలేదన్నారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపిస్తే అసలు నిజాలు వెలుగు చూస్తాయన్నారు. నేమకల్లు క్వారీలో ఎమ్మెల్యే కాపు సాగిస్తున్న దోపిడిని ప్రశ్నిస్తూ, గ్రీన్ ట్రిబ్యునల్‌ను, న్యాయ స్థానాలను ఆశ్రయిస్తున్నాడన్న కసితో బిజెపి నాయకుడు హీరోజీరావును హతమార్చేందుకు 10-07-2020న ప్రయత్నించారన్నారు. వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి కొడుకుతో పాటు ఆ పార్టీ గూండాలు ఎమ్మెల్యే ఆదేశాలతో ఈ దురాగతానికి పాల్పడ్డారన్నారు. అయినా ఇంతవరకు ముద్దాయిలపై ఎలాంటి చర్యలు లేవన్నారు. రాయ దుర్గం మండలంలోని పల్లేపల్లి సమీపంలో హోస్పేటకు చెందిన శశినారాయణ అనే వ్యక్తి నడుపుతున్న గ్రానైట్ క్వారీని దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని ఎమ్మెల్యే కాపు ప్రయత్నించాడన్నారు. తన అనుచరుడు అమరనాథరెడ్డిని పంపి క్వారీ యజమానిని తీవ్రంగా బెదిరించాడన్నారు. దీనిపై 29-03-2022వ తేదీన బాధితుడు జిల్లా ఎస్పీని కలిసి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడన్నారు. అయినా చర్యలు లేవని, అప్పటినుంచి సదరుక్వారీలో కార్యకలాపాలు నిలిచిపోయాయని గుర్తు చేశారు. దీనిపై పోలీసులు ఇప్పటిదాకా ఎవరినివిచారించలేదన్నారు. రాయదుర్గం పట్టణంలో లోక్‌సత్తా జిల్లా కన్వీనర్ వెంకట రమణపై 27-10-2021న దాడి జరిగిందన్నారు. ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు మాధవరెడ్డి మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మింస్తుండడాన్ని ప్రశ్నిస్తున్నాడన్న కారణంతో పట్టపగలే మెయిన్ రోడ్డుపై అతన్ని చితక బాదారన్నారు. దాడికికారకుడైన మాధవరెడ్డి ఇప్పటిదాక అరెస్టుకాకుండా ఎమ్మెల్యే పోలీసులపై ఒత్తిడితెచ్చారన్నారు. అసలు దోషిని నేటికి అరెస్టు చేయలేదన్నారు. ఇవికొన్నిఉదాహరణలు మాత్రమేనన్నారు. వెలుగు చూడని అనేక దుర్మార్గాలు, దౌర్జన్యాలను సాగిస్తున్న ఎమ్మెల్యేకాపు రామచంద్రారెడ్డి రాయదుర్గం ప్రాంతంలో శాంతిభద్రతలకు పెను ప్రమాదంగా మారాడన్నారు. అతని ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయంతో జరిగిన నేరాలపై సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కాలవ శ్రీనివాసులు ఎస్పిని కోరినట్లు తెలిపారు.

మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్ర సాధనకోసం ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి తనప్రాణాలు సైతం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జాయింట్‌కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం కృషి ఎనలేనిదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సైతం పొట్టి శ్రీరాములు పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఆనాడు మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతం పట్ల ప్రదర్శిస్తున్న తీరును గమనించి మద్రాసు నగరంపై ఆంధ్రుల హక్కు వుందని ప్రత్యేక రాష్ట్రం ద్వారానే ఆంధ్ర జాతికి న్యాయం జరుగుతుందని భావించి 1952 అక్టోబర్ 19న మద్రాసులో నిరాహారదీక్షకు పూనుకున్నారన్నారు. చివరికు 1952 డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు ప్రాణాలర్పించి అమరజీవి అయ్యారన్నారు. పొట్టి శ్రీరాములు జీవితం అందరికి ఆర్శనీయమని, ఆయన ప్రతి ఒక్కరికి చిరస్మరణీయులని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, బిసి సంక్షేమశాఖ డిడి కుష్బూకొఠారి, డిటిడబ్ల్యూఒ అన్నాదొర, డిఎస్‌ఒ శోభారాణి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎడి వివేకానందస్వామి, కలెక్టరేట్ ఎఒ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వానికి అండగా నిలుద్దాం

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సంక్షేమ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం సిటీ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. వైఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలోభాగంగా నగరంలోని 65వ సచివాలయ పరిధిలో వైసీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో ప్రజలకు చేకూరిన ఆర్థిక లబ్ధిని వివరించే ఫ్లెక్సీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా సచివాలయం/వార్డు వాలెంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలు దయాదాక్షిణ్యాలపైన ఆధారపడే పరిస్థితి ఉండేదని మీ అందరికీ తెలుసన్నారు. నేడు అందుకు భిన్నంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పతకాలు అందుతున్నాయన్నారు. గత పాలనకు ప్రస్తుత పాలనకు తేడాను గమనించి రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కార్పోరేటర్లు చంద్రమోహన్‌రెడ్డి, రాజేశ్వరి, శ్రీనివాసులు, జెసిఎస్ కన్వీనర్ రామకృష్ణరెడ్డి, క్లస్టర్ కన్వీనర్ మధుసూధన్‌గౌడ్, సాక్షి టివి విభాగం జోనల్ అధ్యక్షులు రిలాక్స్ నాగరాజుతోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠా అరెస్ట్

- రూ.80 లక్షల విలువైన 492 కిలోల గంజాయి స్వాధీనం - కంటైనర్ లారీ సీజ్
- కేసు నమోదు, నలుగురు రిమాండ్‌కు తరలింపు - విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాధవరెడ్డి

స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న ఎస్‌పి మాధవరెడ్డి, చిత్రంలో డిఎస్‌పి, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది

చిలమత్తూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అంతర్‌రాష్ట్ర గంజాయి అక్రమ రవాణాచేసే నలుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దాదాపు 80 లక్షల రూపాయల విలువైన 492 కిలోల గంజాయితో పాటు రవాణా చేస్తున్న ఒక కంటైనర్ లారీని స్వాధీనంచేసుకుని ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లాఎస్‌పి మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం చిలమత్తూరు పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాధవరెడ్డి మాట్లాడుతూ తమకు రాబడిన సమాచారం మేరకు డిఎస్‌పి కంజాక్షన్, రూరల్ సిఐ వేణుగోపాల్, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ హేమంత్‌కుమార్, చిలమత్తూరు ఎస్ఐ గంగాధర్, లేపాక్షి ఎస్ఐ గోపిలు కొడికొండ చెక్‌పోస్టులోని మొరంపల్లి క్రాస్ వద్ద ఈ నెల 15వతేదీన వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీసులను గమనించిన గంజాయి రవాణా ముఠా సభ్యులు తనిఖీ ప్రాంతానికి కొద్దిపాటి దూరంలో లారీవదిలి పారిపోయేందుకు ప్రయత్నించగా ముఠా సభ్యులను స్థానిక పోలీసు సిబ్బంది వెంబడించి పట్టుకోవడం జరిగిందన్నారు. లారీ కంటైనర్‌లో తనిఖీలుచేయగా 246గంజాయి సంచులతో పాటు లారీస్వాధీనంచేసుకుని చిలమత్తూరు పోలీసుస్టేషన్‌కు తరలించామన్నారు. ఇందులో బీహార్ రాష్ట్రానికి చెందిన మృత్యుంజయ పాటిల్, బీహార్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మొహమ్మద్ ఆపాక్, వీరికి సహకరించిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన గులాంజిలాని, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మొహమ్మద్ మోసిన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణా ముఠా సభ్యులను చాకచక్యంగా పట్టుకున్న డిఎస్‌పి కంజాక్షన్, రూరల్ సిఐ వేణుగోపాల్, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ హేమంత్‌కుమార్, ఎస్ఐలు గంగాధర్, గోపిలతో పాటు సిబ్బందిని జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.

మండలంలో ఆగని అక్రమ ఇసుక రవాణా

లేపాక్షి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్

మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ ఇసుక దందా కొనసాగుతున్న పట్టించుకునే నాథుడు లేడన్న విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. మండలంలోని పలువురు ట్రాక్టర్ల యజమానులు రాత్రి సమయాల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న విమర్శలు మండల వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని బయనపల్లి గ్రామ సమీపంలో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఓ కల్వర్టు ఇసుకాసురుల స్వార్థానికి బలైంది. కంచి సముద్రం రహదారిలోని విజెడ్పి ఉన్నత పాఠశాల నుండి బయనపల్లి వెళ్లే రహదారిలో ఈ వంతెన కూలిపోవడంతో గత ఐదారేళ్లుగా ఇటు మామిడిమాకులపల్లి మీదుగా బయన్నపల్లి గ్రామం చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కంచిసముద్రం, మామిడిమాకులపల్లి, సోమిరెడ్డిపల్లి, మద్దిపి, శిరివరం, మానేపల్లి చెరువుల్లోని ఇసుకను ఆయా ప్రాంతాల్లోని ట్రాక్టర్ల యజమానులు అక్రమంగా తరలిస్తున్నారు. కొందరు కంచిసముద్రం చెరువులో ఇసుక రీచ్‌లోని తోలుకునేందుకు ఒక ట్రాక్టర్ అనుమతి పొంది అదనంగా రెండు మూడు ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నట్లు కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, ఈ ఇసుక పర్యవేక్షణ ఏ శాఖకు వుందో తమకు అర్థం కావడంలేదని ప్రజలు పేర్కొంటున్నారు. మెరుపుతీగలా అప్పుడప్పుడు సెబ్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదుచేస్తున్నారు. ఇసుకట్రాక్టర్లపై దాడులు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమైన వెంటనే జాగ్రత్తలు పడుతున్నట్లు కూడా పలువురు పేరొ్కంటున్నారు. ఏదిఏమైనా ఇసుక అక్రమ రవాణాను అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. గురువారం సోమిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను హిందూపురం సెబ్ అధికారులు దాడులు నిర్వహించి సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు.

విద్యార్థినికి హెచ్ఎం ఆర్థిక సాయం

శెట్టూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

హెచ్ఎంను సన్మానిస్తున్న దృశ్యం

ఎంవివిఎన్ తిప్పనపల్లి (ఓబులాపురం)లో చదువుతున్న నందిని అనే 5వ తరగతి (తల్లిదండ్రులు లేని) విద్యార్థినికి మానవతా హృదయంతో స్పందించి అయ్యగార్లపల్లి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ప్రతాప్ చిట్టిబాబు (11000 రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అంతేకాకుండా భవిష్యత్తులో విద్యార్థినికి చదువులకు అవసరమయ్యే ఆర్థిక సహాయం అందించగలరని బాగా చదువుకోవాలని విద్యార్థిని ప్రోత్సహించడం ఈ సహాయాన్ని అందించిన ప్రతాప్‌కి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసి దుస్సాలువాతో చాలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మరాయుడు సన్మానించడం జరిగింది. ఈ ఆర్థిక సహాయాన్ని పై చదువుల కోసం ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓబులాపురం హెచ్ఎం తిమ్మనాయుడు, జడ్పిహెచ్ఎస్ తిప్పనపల్లి హెచ్ఎం లోకేష్‌సార్, ఎంపిపిఎస్ తిప్పనపల్లి ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, ఇతర ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం కళ్యాణ దుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మా దినేని ఉమా మహేశ్వర నాయుడు సూచన మేరకు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా టిడిపి నేతలు నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో స్వర్గీయ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సమరశీల ప్రాణాలనే ఫణంగా పెట్టిన మహనీయుడి గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో ఈనాటి యువకులు ఉద్యమ రూపంలో ముందుకు కదిలి రాక్షసపాలన సాగిస్తున్న జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనను ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు డిస్ మురళీ, తలారి సత్యప్ప, బ్రహ్మసముద్రం మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు.

అంగన్‌వాడి సెంటర్ తాళాలు పగలగొట్టి స్వాధీనం చేసుకొన్న అధికారులు

బ్రహ్మసముద్రం డిశంబర్ 15 ప్రభాతవార్త,


తాళాలు పగలగొడుతున్న అధికారులు

మండలంలోని అంగన్‌వాడి కార్యకర్తలు గత నాలుగురోజులుగా వారి హక్కులకోసం తహశీల్దార్ కార్యాలయంముందు ధర్నా నిర్వహిస్తున్న కార్యకర్తల వద్దకువెళ్ళి అంగన్‌వాడి కార్యాలయం తాళాలు అందించాలని తహశీల్దార్ వాణిశ్రీ,ఎంపిడీఓ దాసానాయక్, సూపర్‌వైజర్‌లు కాసింబి,రామాంజినమ్మ,ఎంఈఓ క్రిష్ణానాయక్ తదితరులు అంగన్‌వాడి కార్యాలయం తాళాలు ఇవ్వాలని అడిగారు తాళాలు ఇవ్వమని కార్యకర్తలు చెప్పగా బ్రహ్మసముద్రం 1,2 అంగన్‌వాడి కార్యాలయాలను సచివాలయ సిబ్బందితో కలిసి తాళాలను పగలగొట్టి స్వాదీనం చేసుకొన్నారు.

అంగన్‌వాడీలకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలి

చిలమత్తూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మానవహారంగా ఏర్పడిన అంగన్‌వాడీలు

తమకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అంగన్‌వాడి కార్యకర్తలు శుక్రవారం నాల్గవ రోజు కదం తొక్కారు. నల్ల చీరలు ధరించి మండలంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చి హామీలను అమలు చేయాలని తాము ఆందోళన చేస్తుంటే దానిని పరిష్కరించకుండా వాలంటీర్లను, విఓఎలను ఉపయోగించుకుని అంగన్‌వాడి సెంటర్లను నడపాలని అనుకోవడం, తాళాలు బద్దలు కొట్టి సెంటర్‌ను తెరవడం హింసను ప్రేరేపించడమేనన్నారు. సెంటర్ తెరవగలరేమోగాని నడపాలంటే వారి వల్ల కాదని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రవీణ్‌కుమార్, వెంకటేష్, లక్ష్మినారాయణ, అంగన్‌వాడికార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

డీ.హీరేహాల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

కేజీబీవీ విద్యాలయంలో భోజన నాణ్యతను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

విద్యార్థినిల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే వారికి నాణ్యమైన విద్య అందించగలమన్నది గుర్తుంచుకోవాలని ఎంపీడీఓ భాస్కర్ బాబు కేజీబీవీ ఎస్ఓ శిల్పకు సూచించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ వాద్యాలయంను పరిపాలనాధికారి బలరాంరావుతో కలిసి మద్యాహ్న భోజన సమయంలో సందర్శించారు. ఈ నేపథ్యంలో విద్యార్థినిలకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయిని అందిపుచ్చుకుంటారని ఎస్ఓ ఇతర సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యా బోధన గదులు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి నాడు-నేడు లో జరుగుతున్న విద్యా బోధన గదులను సకాలంలో పూర్తి చేయించి విద్యార్థినిలకు గదుల సౌకర్యం కల్పించాలని ఆయన ఆదేశించారు. ఇందులో ఆయనతో పాటు ఐకేపీ సీఓ వేణుగోపాల్, మహిళా పోలీస్ శ్వేత, వెల్ఫేర్ అసిస్టెంటు నీలాబాయి ఉన్నారు.

ఆలయ నిర్మాణంకు భూమిపూజ

డీ.హీరేహాల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

ఆలయ నిర్మాణంకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

దేవాంగసమాజ భక్తమండలి ఆధ్వర్యంలో రామలింగ చౌడేశ్వరి అమ్మ వారి నూతన దేవాలయ నిర్మాణంకు కర్నాటక బళ్ళారికి చెందిన అర్చకులతో భూమిపూజ నిర్వహించారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో కంచిగారిపేట ప్రాంతంలో కర్నాటక హలుకుంది గ్రామానికి చెందిన ఆ సమాజ భక్తుడు మాజీ బుడా సభ్యులు శికుమార్, అమ్మవారి భక్త మండలి ప్రధాన సభ్యులు వీరశేకరప్ప తదితరుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ నూతన నిర్మాణం రూ.1.10 కోట్లతో చేపట్టినట్లు భక్తమండలి సభ్యులు వివరించారు. అమ్మవారి భక్త మండలి సభ్యుల ఆహ్వానం మేరకు భూమిపూజ కార్యక్రమంకు హాజరైన గ్రామ ప్రముఖులు ఉప సర్పంచి కరిడి మల్లికార్జున, రహంతుల్ల, శ్రీరాములు, ప్రహల్లాద, సింగాడి మంజునాథ తదితరులను ఆలయ భక్తమండలి సభ్యులు వసంత తదితరులు సన్మానించారు.

అంగన్వాడీ కార్మికుల సమ్మెపై జిల్లాలో జరుగుతున్న నిర్బంధాన్ని ఆపాలి..

సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు ఎన్.లోకేష్

రాయదుర్గం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను జిల్లా అధికారులు క్రూరంగా అణచివేసే చర్యలను తక్షణమే ఆపాలని సిఐటయు జిల్లా కమిటి సభ్యుడు ఎన్.లోకేష్ డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్మికుల సమ్మె నాలుగో రోజు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ నిర్బందాన్ని నిరసిస్తూ స్థానిక బస్టాండ్ నుండి నల్ల దుస్తులు ధరించి ర్యాలీ చేపట్టి అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. కార్మికులు ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరుపై సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి అందుకు విరుద్ధంగా అధికారుల ద్వారా బెదిరింపులకు పాల్పడటం, అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టడం అత్యంత దారుణమని, ఈ సంఘటనలను ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఆదేవిధంగా కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పి.గోవిందమ్మ, రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు, వర్కర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టల్ల సమస్యలు పరిష్కరించాలి....

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుల్లాయిస్వామి.

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

నిరసనలో పాల్గొన్న సిఐటియూ జిల్లా కమిటి సభ్యుడు ఎన్.లోకేష్

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుల్లాయిస్వామి, కోశాధికారి హనుమంతు, రాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పెండింగ్లో ఉన్న కాస్మొటిక్ చార్జీలు రూ.1కోటి 50లక్షల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న మెస్ చార్జీలు 1400విద్యార్థులకు ఏమాత్రం సరిపోవని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను 1800కు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత చలికాలంలో విద్యార్థులకు బెడ్‌షీట్లు మాత్రమే ఇచ్చారనీ, కార్పెట్లు ఇవ్వాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టుల భర్తీ చేయాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద, మధ్యతరగతి విద్యార్థును దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా కార్యక్రమానికి పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అభిషేక్, ఆంజినేయులు, నాయకులు మల్లికార్జున, మంజు, కార్తీక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైను కలిసిన మానవహక్కుల సంఘం సభ్యులు...

కణేకల్లు, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

మానవహక్కుల అవగాహన సంఘం వ్యవస్థాపకులు కాశల కోనయ్య ఆదేశాల మేరకు కణేకల్లు పట్టణ నూతన ఎస్సైగా పదవి భాధ్యతలు చేపట్టిన ఆర్.శ్రీనివాసులును కణేకల్లు మహిళా చైర్‌పర్సన్ పివి.చంద్రమ్మ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ప్రపంచ మానవహక్కుల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధులలో భాగంగా మండలంలో ఎటువంటి గొడవలకు తావులేకుండా అందరికి సమన్వయ న్యాయం చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల అవగాహన సంఘం(గ్రా) మండల ఛైర్మన్ ఆర్.ఓబుళేషు, వైస్ ఛైర్మెన్ మహమ్మద్, జనరల్ సెక్రటరి నరసింహులు, బిసిసెల్ ఛైర్మెన్ తిప్పేస్వామి, ఎస్సి,ఎస్టి ఛైర్మెన్ తిమ్మప్ప, మైనార్టీ సెల్ ఛైర్మెన్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమం

హిందూపురం టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

సంక్షేమ ప్రతులను అందచేస్తున్న దీపిక

రాష్ట్రంలో ప్రతి గృహానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా శుక్రవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 2వవార్డు చౌడేశ్వరికాలనీ వన్నమ్మకాలనీలో దీపిక పర్యటించారు. ఈ సందర్భంగా నవరత్నాల ద్వారా అమలు చేసిన సంక్షేమ ప్రతులను ప్రజలకు అందచేసి వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అదేవిధంగా వార్డులో సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 2024లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దేశంలోనే సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం లబ్దిదారులకు గడప వద్దకే అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు

హిందూపురం టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని చిన్నమార్కెట్ కూడలి వద్ద వున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని తెలుగువారంతా ఒక్కటిగా వుండాలనే సంకల్పంతో అమరజీవి పొట్టి శ్రీరాములు 59 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జెపికె రాము, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం స్థలం కబ్జాకు యత్నం

హిందూపురం టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న విద్యాసాగర్, విశ్వనాథ్

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని గుడ్డం రంగనాథస్వామి ఆలయ సమీపంలో వున్న బ్రాహ్మణ సంఘానికి చెందిన స్థలం సర్వేనెంబర్ 311-2ఎ 30 సెంట్ల స్థలాన్ని కొందరు కబ్జాదారులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని శుక్రవారం హిందూపురం మాజీ మున్సిపల్‌చైర్మన్ బిఎస్ విద్యాసాగర్, బిఎస్ విశ్వనాథ్‌లు హిందూపురం తహశీల్దార్ స్వర్ణలతకు వినతిపత్రాన్ని అందచేశారు. సదరు సర్వే నెంబర్‌లో గల భూమిపై పాసుపుస్తకం చేసుకునేందుకు ఎవరైనా ప్రయత్నించినప్పటికి దానిని అంగీకరించవద్దని ఆది పూర్తిగా బ్రాహ్మణ సంఘానికి చెందిన స్థలమని వారు తహశీల్దార్‌కు తెలిపారు.

అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సిపిఐ మద్దతు

- నాలుగవ రోజు కొనసాగుతున్న సమ్మె

కంబదూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త:


సమ్మెనిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు కంబదూరు వైయస్సార్ సర్కిల్ నందు శుక్రవారం నాల్గవ రోజు నిరవధిక సమ్మె కొనసాగించారు.ఈ సమ్మెకు సిపిఐ,సిఐటియు తదితర వామపక్షాలు మద్దతు ప్రకటించాయి.ఈ సందర్భంగా సిపిఐ కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ అంగన్వాడిలకు వేతనాలు పెంచుతూ,లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులను ప్రభుత్వం అందించాలన్నారు.అంతేకాకుండా పదవీ విరమణ పొందిన తర్వాత ప్రభుత్వం 5 లక్షలు చెల్లించే విధంగా యర్యలు తీసుకుంటూ 50 శాతం పెన్షన్ ఇవ్వాలన్నారు.హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు పాటించి రాజకీయ జోక్యం లేకుండా చేసి,అంగన్వాడీల ఇతర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేశారు.ఈ సమ్మెలో సిపిఐ సహయ కార్యదర్శి నరసింహులు,సిపిఐ మహిళా సమైక్య నాయకురాలు నాగమణి,రైతు సంఘం నాయకులు మంజునాథ్,అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

యేసు క్రీస్తు మార్గంలో నడవాలి

గుమ్మఘట్ట, డిసెంబర్ 15 ప్రభాతవార్త

క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లాలో ఫాస్టర్స్ వెల్ఫేర్‌అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీ క్రిస్మస్ సంబరాలలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లకు, పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిఆపరు. యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే ప్రపంచంలోని అతిపెద్ద పండుగ అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. యేసు క్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఫాస్టర్స్‌కు సూట్, పాస్టరమ్మలకు పట్టు చీరలు విప్ కాపు రామచంద్రారెడ్డి చేతులు మీదుగా అందించారు.

కెజిబివి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన జిల్లా విద్యాధికారి

బెలుగుప్ప, డిసెంబర్ 15 ప్రభాతవార్త

10వ తరగతి విద్యార్థులను ప్రశ్నిస్తున్న జిల్లా విద్యాధికారి

మండల కేంద్రంలో కెజిబివి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాధికారి నాగరాజు ఆకస్మికంగా పరిశీలించారు. పరిశీలించి పదవ తరగతి విద్యార్థుల గదిలోకి వెళ్లి ఎస్1, ఎఫ్1 పరీక్షల్లో ఎన్ని మార్కులు తెచ్చుకున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు 60 శాతం కన్నా తక్కువ వచ్చాయని, ప్రధానోపాధ్యాయులకు ఇప్పటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు పంచ తంత్ర, అనసంకల్పం అనే పుస్తకాల ద్వారా విద్యార్థులకు భోధన చేయాలని తెలియజేశారు. అందులో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు వందకు వందశాతం పాస్ కావాలని తెలియజేశారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయునికి మెమో అందజేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లారెడ్డి, ఎస్ఓ నాగరత్నాభాయి, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం

- మండల స్థాయి సామాన్యప్రజల సమస్యల పరిష్కారం

బెలుగుప్ప, డిసెంబర్ 15 ప్రభాతవార్త

వినతిపత్రం అందజేస్తున్న వైకాపా నాయకులు

మండల కేంద్రంలో శుక్రవారం కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో జగనన్నకు చెబుదాం స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ముఖ్య అధికారులు కళ్యాణదుర్గం ఆర్డిఓ సుస్మితరాణి, జగనన్న స్పందన నోడల్ అధికారి సుధారాణి, మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన ప్రజలనుంచి వచ్చిన అర్జీలను సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధికారులకు అర్జీలను అందించారు. అనంతరం వారికి స్పందన నుంచి రషీదులను కూడా అందించారు. అందులో భాగంగా జిల్లాలో ఉన్న బెలుగుప్ప మండలంలో కరువు మండలం ప్రకటించాలని వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు వినతిపత్రం అందజేశారు. మండలంలో 10 ఎకరాలు భూమి ఉన్న రైతులకు రేషన్‌కార్డు లేక ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందడం లేదు. కాబట్టి మెట్ట భూముల్లో వర్షం అతి తక్కువగా కురుస్తుంది. ఈ ప్రాంతంను కరువు ప్రాంతం. రైతులు మెట్టభూముల్లో ఏ పంట సాగు చేసినా కనీసం పెట్టుబడి కూడా రావడం లేదు. కనుక ప్రభుత్వం వెంటనే 10 ఎకరాలు ఉన్న వారికి రేషన్‌కార్డును మంజూరు చేయాలని అధికారులను కోరారు. అనంతరం బెలుగుప్ప గ్రామంలో ఎస్సీ కాలనీలోని 333 సర్వే నెంబర్‌లో తెలుగుదేశం ప్రభుత్వం ఇంటి స్థలాలను రద్దు చేసి మరియొక స్థలాన్ని వేరొక స్థలాన్ని కేటాయించాలీని బెలుగుప్ప ఎస్సీ కాలనీ ప్రజలు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి 79 అర్జీలు రావడం జరిగిందని, వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఓబులేసు, ఎంపిడిఓ రామచంద్ర, జిల్లా అధికారులు, మండల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన కార్యక్రమం

కుందుర్పి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రక్తదానం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి సేవా సమితి శేషాద్రి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి శేషాద్రి మాట్లాడుతూ.. గత మూడు సంవతసరాల నుంచి ఆనవాయితుగా ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో అయ్యప్పస్వామి మాలధారణ దీక్ష చేస్తున్న స్వాములు రక్తదానం అన్నది ప్రాణదానం అన్న నినాదంతో రక్తదానం చేస్తే నిండు ప్రాణాన్ని కాపాడిన వాల్లు అవుతామని తెలియజేశారు. శుక్రవారం అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో 75 మంది అయ్యప్ప స్వాములు రక్తదానం చేసినట్లు అయ్యప్పస్వామి సేవాసమితి వారు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన కుందుర్పి ఎస్ఐ వెంకటస్వామి కి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా కుందుర్పి అయ్యప్పస్వామి సేవా సమితి గురు స్వాములకు శేషాద్రి శ్రీనివాసులు, నాగేంద్ర, సన్మానం చేశారు.

అంగన్‌వాడీల ధర్నాకు మద్దతు తెలిపిన ఉన్నం వరలక్ష్మి

కుందుర్పి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఉన్నం వరలక్ష్మి

మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయం ముందు శుక్రవారం కుందుర్పి మండల కేంద్రంలో తహశీల్దారు ఆఫీస్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న ధర్నాకు తెలుగు మహిళా ఉన్నం వరలక్ష్మి మద్దతు తెలియజేశారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ..మీరుచేస్తున్న ఈ డిమాండ్‌లు న్యాయమైనవి అప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి మోసపూరిత హామీలను ఇచ్చి మిమ్మల్ని మోసంచేశాడన్నారు. ఇంకో మూడునెలలో మన తెలుగుదేశం ప్రభుత్వం కచ్చితంగా అధికారంలోకి వస్తుందని అప్పుడు మా అదినాయకుడు దృష్టికి తీసుకెళ్లి మీ న్యాయమైన డిమాండ్‌లను అన్ని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మల్లిఖార్జున, జిల్లా తెలుగు యువత కార్యదర్శి రామ్మూర్తినాయుడు, సజ్జల శ్రీనివాసులు, రాధాకృష్ణ, సజ్జల నాగేంద్ర, రాంబాబు, వడ్డె పాళ్యం వీరాంజి, రామకృష్ణ, మల్లికార్జున, వెంకటేషులు, వెంకీ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సివిల్ సర్వీస్ ప్రోత్సాహానికి దరఖాస్తు చేసుకోండి

కొత్తచెరువు, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఎస్‌సి సంక్షేమ సాధికారత అధికారి శివరంగ ప్రసాద్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సవిల్ సర్వీస్ ప్రోత్సాహానికి శ్రీసత్యసాయి జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు ఈ నెల 19వ తేదీన జ్ఞానభూమి (gnanabhumi.ap.gov.in) వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సామాజికంగా ఆర్థికంగా బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. యుపిఎస్‌సి నిర్వహించే ప్రిలిమ్స్ మేయిన్స్ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రోత్సాహకంగా ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు రూ.50 వేలుప్రోత్సాహకం అందజేస్తారని తెలిపారు.

అంగన్వాడీల నిరవధిక సమ్మెకు టిడిపి ఇన్‌చార్జి శ్రావణీశ్రీ మద్దతు

బుక్కరాయసముద్రం డిశంబర్ 15 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గంలోని 6 మండల కేంద్రల్లో జరుగుచున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతూ శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జరుగుచున్న అంగన్వాడీల సమ్మెకు శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ,సిపిఎం,సీపీఐ, సిఐటియు యూనియన్లు,ప్రజా సంఘాల తోపాటు ఆ యాపార్టీ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ అంగన్వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని,గత 6నెలలుగా పెండింగ్ పెట్టిన సెంటర్ అద్దె బిల్లులు,టిఏ బిల్లులు,తక్షణం చెల్లించాలి,ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచి రాజకీయ జోక్యాన్ని నివారించాలని,మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు,ప్రమోషన్లు కల్పించాలన్నారు.ఫేస్ రికగ్నైజేషన్ యాఫ్ రద్దు చేయాలని సర్వీసులో ఉంచి చనిపోయిన అంగన్వాడీల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,భీమా,అమలుచేయాలన్నారు.వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు చెల్లించి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.నాలుటు సంవత్సరాలుగా ప్రభుత్వనికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదన్నారు. 2024లో నారా చంద్ర బాబునాయుడు సీఎం అయ్యిన తరువాత టీడీపీ అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల సమస్యలు టీడీపీ పార్టీ దృష్టికి తీసుకెళ్తా మని సమస్యలు పరిష్కారం చేసేవిధంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి,దండువారిపల్లి ఆదినారాయణ, జొన్న రామయ్య, రాము,రవీంద్ర, జింకా శివా, రామచంద్ర, వెంకటాపురం బంగి రాము, బాబా ఫకృద్దీన్‌వలి, సిపిఎంనాయకులు కుళ్ళాయప్ప, సంజీవరెడ్డి, నాగేంద్ర, సిపిఐ నాయకులు నారాయణ స్వామి, మండల కార్యదర్శి మర్రి స్వామి,శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు చిన్నఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బండారు శ్రావణీశ్రీ

రక్తహీనత-రక్తాన్ని పెంచుకోవడానికి కావాల్సిన పోషకాహారంపై అవగాహన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (స్వ) అనంతపురం, మహిళా సాధికారత విభాగం వారిచే, కళాశాల ఉప ప్రధానాచార్యులు శ్రీశశాంకమౌళి అధ్యక్షతన విభాగం సమన్వయ కర్త డాక్టర్ ఎం.ఎన్.బృంద ఆధ్వర్యంలో రక్తహీనత-రక్తాన్ని పెంచుకోవడానికి కావాల్సిన పోషకా హారం అన్నఅంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ పిడి డాక్టర్ శ్రీదేవి వయస్సు వారీగా పోషకాహార పట్టికను, రక్తశాతాన్ని ఐసిడిఎస్ పిడి డాక్టర్ శ్రీదేవి వయస్సు వారీగా పోషకాహార పట్టికను, రక్తశాతాన్ని, బిఎంఐ పరీక్షను కచ్చితంగా చేసుకోవాలని, ప్రతిరోజూ కూరల్లో నిమ్మకాయ పిండడం వల్ల ఐరన్ శరీరానికి బాగా వంటపడుతుందని విటమిన్-సి పళ్లను సమృద్ధిగా తీసుకోవాలని ఒక అనీమియా యువతి, అనీమియా గర్భిణిగా అనీమియా తల్లిగా, అనీమియా బాలింతరాలిగా, అనీమియా బిడ్డగా తయా రవుతుంది. కావున 8 సంవత్సరం నుంచి సరైన పోషకాహారాన్ని అమ్మాయిలు అబ్బాయిలకు సమానంగా ఇవ్వాలని ప్రభుత్వం ఐరన్ మాత్ర లు, సిరప్‌లు 18 సంవత్సరాలోపు వారికి పంపిణీ చేస్తున్నామని, పోషణ్ అభియాన్ గురించి వివరించారు. అనంతరం డాక్టర్ బృంద గత నాలుగు రోజులుగా జరిగిన లింగ వివక్షత, బాల్య వివాహాలు, బాలికా విద్య-అభివృద్ధి, రక్తహీతన -అవగాహనపై రిపోర్ట్‌ను వివరించి డిగ్రీ అభ్యసిస్తున్న యువతీ యువకులకు ఆరోగ్య పరిరక్షణ చిట్కాలను, సూత్రాలను విభాగం నిర్వహిస్తూ ఉన్నదని, ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తయారు చేసి భావిభారత పౌరులుగా తీర్చి దిద్దాలనే తమ ధ్యేయమని డాక్టర్ బృంద వివ రించారు. తర్వాత ముగింపు సమావేశాన్ని నిర్వహించగా, శ్రీ శశాంక మౌళి తమ సందేశాన్ని కళాశాలలో జరుగుతున్న అవగా హన కార్యక్రమాలకు హాజరవుతూ విన్న విషయాలల్ని నలుగురికీ చెప్పాలని, తద్వారా మంచి పథంలో పయనించవచ్చని తెలిపారు. కార్యక్ర మంలో అధ్యాపకురాళ్లు శ్రీలేఖ, వెంకటమ్మ, నూర్జహాన్, మంజుల, ఉష, మహిళాశక్తి టీం లీడర్లు లిఖిత, రచన, నవ్యశ్రీ, మేఘమాల, దీపిక, జ్యోతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసిడిఎస్ పిడి శ్రీదేవి

రాబోయేది జనసేన టిడిపి ప్రభుత్వమే

- మీకు అండగా ఉంటాం., సమస్యలను పరిష్కరిస్తాం

- అంగన్వాడీల సమ్మెకు జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ సంఘీభావం

పామిడి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాబోయేది జనసేన టిడిపి ప్రభుత్వమే అని మీకు అండగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని జనసేనపార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు భరోసా ఇచ్చారు. పనిభారాన్ని తగ్గించి వేతనాలను పెంచుతూ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని పట్ట ణంలోని కొత్తబస్టాండ్ వద్ద సమ్మె చేపట్టిని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు శుక్రవారం జనసేనపార్టీ సంఘీభావం ప్రకటించింది. ఈసందర్బంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ మాట్లాడుతూ నియంతలా వ్యవహరి స్తున్న జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాసా వ్యమ్య వ్యవస్థలు నిర్వీర్యం అవుతు న్నాయని ఫలితంగా అన్నివర్గాల ప్రజలు ఉద్యోగులు సైతం జీవించే హక్కు లను కోల్పోతున్నారని తెలిపారు. అంగన్వాడీల విధుల్లో రాజకీయ జోక్యాన్ని నివారించి సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా గ్రాడ్యుటీ ఇవ్వాలని నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాల అద్దెలు, టిఏ బిల్లుల ను చెల్లించాలని, మినీసెంటర్ల వర్కర్లును మెయిన్ సెంటర్లతో సమానంగా గుర్తించి వేతనాలను అందించాలని, ఫేస్ రికగ్నైజేషన్‌ను యాప్‌ను రద్దు చేసి వర్కర్లకు ప్రమోషన్లు కల్పించాలని, సర్వీసులో ఉంటూ చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తూ భీమా సౌకరాన్ని అమలు చేయాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం రిటైర్డ్‌మెంట్ భెని ఫిట్స్ రూ.5 లక్షలు చెలి ంచి స గం వేతనాన్ని పెన్షన్‌గా ఇవ్వాల ంటూ అంగన్వాడీ వర్కర్లు, హెల్ప ర్లు నాలుగేళ్ళుగా విన్నవిం చుకుంటున ్నప్పటికీ జగన్మోహన్‌రెడ్డి స్పందించక పోవటంలో అంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలి నవరత్నాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊభిలో నెట్టారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల న్యాయపరమైన డిమా ండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో వారి అండగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ధనుం జయ హెచ్చరించారు. ఈకార్య క్రమంలో అంగ న్వాడీ వర్కర్లు, హెల్పర్లు, జనసేన వీర మహిళలు లక్ష్మి, వరలక్ష్మి, జనసై నికులు వేణుగో పాల్, ఖాజావలి, రాము, రోషన్‌జమీర్, లాలుస్వామి, ఓబు శేసు, శ్రీనివాసులు, భాస్కర్‌గౌడ్, షేక్షావలి, మోహన్, మురళి, ధను, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

.అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపిన జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ

సంక్షేమ పథకాల రథసారధి జగనన్నను మళ్లీ సిఎంగా చేసుకుందాం

వై ఏపి నీడ్స్ జగన్‌లో ప్రజాప్రతినిధులు

సోమలదొడ్డిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

మహిళాలకుసంక్షేమ పథకాల పత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:

రాష్ట్రంలో సంక్షేమ పథకాల రథసారధి అయిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసుకుందామని మండల కన్వీనర్లు రాధమ్మ ధనుంజయయాదవ్,చంద్రశేఖర్‌రెడ్డి,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెడ్పీటిసి చంద్రకుమార్,ఎంపిటిసి లక్ష్మి,రాప్తాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు పేర్కొన్నారు. గురువారం అనంత రూరల్ మండలం సోమలదొడ్డిలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సాఆర్‌సిపి జెండాను ఎగరవేసి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వారు గ్రామంలో పర్యటించి ప్రజలకు వైఎస్సాఆర్‌సిపి చేసిన,అందించిన పథకాలను వివరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఇచ్చిన హామీలను అములు చేసి విశ్వసనీయత ఏమిటో జగన్ మోహన్‌రెడ్డి చూపారన్నారు.కుల,మత,పార్టీలు చూడకుండా ప్రతి ఇంటీకి సంక్షేమ పథకాలు సచివాలయ,వలంటర్లీ వ్యవస్థల ద్వారా అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వా నిదేన్నారు.

చంద్రబాబునాయుడు పాలనలో మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహేశ్వరరెడ్డి,ఐటి వింగ్ రాయల్ సుబ్బు, సచివాలయ కన్వీనర్లు నాగార్జు నరెడ్డి, సత్యనారాయణ,గృహసారధులు,నాయకులు,సచివాలయ ఉద్యోగులు, వలంటర్లీ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకి ఎంపికైన సాయి విజ్ఞాన్ విద్యార్థి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి యు. తన్మయ్‌కార్తిక్ రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకి ఎంపికయ్యాడు. ఈ రోజు జూనియర్ కాలేజీలో ఎంపికైన విద్యార్థులకు డిఇఓ అయిన నాగరాజు, కప్పు బహు కరించారు. ఈ విషయం తెలుసుకొని సాయి విజ్ఞాన్ పాఠశాల యాజమాన్య మైనటువంటి ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, ప్రిన్సిపాల్ జి.లావణ్యరామ్, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థి నీ-విద్యార్థులు యు.తన్మయ్ కార్తిక్‌కి, క్రికెట్ కోచ్ శివకి అభిన ందనలు తెలియపరిచారు. ఎంపికైన విద్యార్థి యొక్క తల్లిదండ్రులు చదువు తోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న యాజమాన్యంకు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ఘనంగా సర్దార్ వల్లభాయ్‌పటేల్, పొట్టి శ్రీరాములుకి వర్దంతి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్, పొట్టి శ్రీరాములు వర్దంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. శుక్రవారం సంస్థ అధ్యక్షులు ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి కార్య దర్శి పి.రమ, సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అధ్యక్షులు ఉమా మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం కోసం పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు స్వతంత్ర అనంతరం మొదటి హోం మంత్రిగా వ్యవహరించి 1950లో మర ణించాడని, పొట్టి శ్రీ రాములు ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటు కోసం 19 52 అక్టోబర్ 19 నుంచి డిసెంబర్ 15 వరకు 58 రోజులు ఆమరణ నిరాహ్హార దీక్ష చేసాడని మీరు ఇరువురు గొప్ప వ్యక్తులు8 అని మన అందరం ఈ మహానీయులుకి నివాళులు అర్పించడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఎల్ఎం మోహన్‌రెడ్డి, ఇంతియాజ్ అహ్మద్, కావేరి, నాగమణి, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మున్సిపల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ ఆఫీస్ ముందు పరిపాలనాధికారి శ్రీధర్‌కు యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీఓ నెంబర్ 84 వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని భావించామని, మున్సిపల్ ఉపాధ్యాయుల డిడిఓ అధికారంతోపాటు కొన్ని సమస్యలు పరిష్కారమైనా, ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాలేదు. ప్రధానంగా బదిలీలు, ప్రమోషన్లు తక్షణం నిర్వహించాలని, మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అన్నింటికీ బోధనేతర సిబ్బందిని నియమించాలని, భవనాల అద్దె, కరెంట్ బిల్లులు చెల్లించాలని, అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ యుటి ఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప ్ప, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, గౌరవాధ్యక్షులు రమణయ్య, కోశాధికారి రాఘవేంద్ర, ఆడిట్‌కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు నాగేంద్ర, రాప్తాడు మండల అధ్యక్షులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ముందుకు వెళ్దాం

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

.పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ముందుకు వెళ్దామని మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పిలుపునిచ్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం అనంత పురం అర్బన్ పార్టీ కార్యాల యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు తాగనిరతితో మనకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. 56 రోజులుపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలిచ్చిన మహనీ యుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. వారి త్యాగం రాబోయే తరాలకు మార్గదర్శనం కావాలని, ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో మారుతికుమార్‌గౌడ్, సాలార్ బాషా, తలారి ఆదినారాయణ, సరిపూటి రమణ, వంకదారు వెంకటకృష్ణ, గొల్ల సుధాకర్‌నాయుడు, సైపుద్దీ న్, సుభాష్ చంద్రబోస్, సురేంద్ర గోపాల్ గౌడ్, మనోహర్, బోయపాటి బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

సీనియర్ అసిస్టెంట్‌కు సూపరింటెండెంట్‌గా పదోన్నతి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బిసి సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీధర్‌కు సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పించి కర్నూలు జిల్లాకు బదిలీ చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన 1994లో జూనియర్ అసిసె ంట్‌గా అనంతపురం జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉద్యోగంలో చేశారు. 2010లో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించి మరొక జిల్లాకు బదిలీ చేస్తామంటే ఆయన తన కుటుంబ కారణాల వల్ల పదోన్నతి వద్దని రాసిచ్చారు. దీంతో జూనియర్ అసిస్టెంట్‌గానే పని చేస్తూ 2015లో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. ఈ నెల 15న సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొంది జిల్లాలో రిలీవ్ అయి కర్నూలు జిల్లాలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన అనంతపురం జిల్లాలో పని చేసిన కాలంలో ఒకసారి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు కూడా అందుకున్నారు. ఆయనకు ఇంకా రెండేళ్ల సర్వీసు ఉంది. ఈసందర్భంగా ఆయనకు బిసి వెల్ఫేర్ అధికారులు, ఉద్యోగులు, వార్డెన్లు, సిబ్బంది, పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీధర్

చంద్రబాబును కలిసిన వడ్డెర నాయకులు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జెరిపిటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును శుక్రవారం జాతీయ పార్టీ కార్యాలయంలో వడ్డెర సంఘం నాయకులు దళవాయి వెంకట నారాయణ, వడ్డే సిమెంట్ పోలన్నలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అసెంబ్లీ టికెట్ వడ్డెర్లకు కేటాయించాలని కోరారు. అధినేత చంద్రబాబు కూడా స్పందిస్తూ ఈ సారి ఎన్నికల్లో పుట్టపర్తి అసెంబ్లీ స్థానం వడ్డెర్లకు కేటాయిస్తామని, తమ దృష్టికి వచ్చిన పేర్లను పరిశీలిస్తామని భరోసా ఇచ్చినట్లు వెంకటనారాయణ, సిమెంట్ పోలన్నలు తెలిపారు. ఈ సందర్భంగా జెరిపిటి కృష్ణమూర్తి సమావేశంలో మాట్లాడుతూ.. ఉమ్మడి అనంత జిల్లాలో వడ్డెర్లను చైతన్య పరుస్తూ అనేక సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొని అన్నదానం, వస్త్రదానం, ఆర్థిక సహాయం అందిస్తున్న దళవాయి కుటుంబ సభ్యులను పరిగణలోకి తీసుకుని వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. చంద్రబాబును కలిసిన వారిలో రాష్ట్ర వడ్డెర్ల సంఘం నాయకులు వెంక టేశ్వరరావు, తిరుపతి వడ్డెర్ల సంఘం గౌరవాధ్యక్షులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడుతో వడ్డెర సంఘం నేతలు

పొట్టి శ్రీరములు సేవలు మరువలేనివి

జిల్ల ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

అనంతపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు సేవలు మరువలేనివని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. శుక్రవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎసీనఓప మాట్లాడుతూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని అన్నారు. ఈ కర్యాక్రమంలో అదనపు ఎస్పీ ఆర్. విజయభాస్కర్‌రెడ్డి, డిసిఆర్బీ సిఐ విశ్వనాథచౌదరి, జిల్లా పోలీసు కార్యాలయం ఏవో శంకర్, ఆర్ఎస్ఐ రమేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు వర్ధంతి సభలో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

శ్రీబాలాజీ పీజీ కళాశాల ఎంబిఏ విద్యార్థి ప్రతిభ

అనంతపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి

రుద్రంపేటలోని శ్రీబాలాజీ ఎంబిఎ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న కృష్ణ సౌత్‌జోన్ ఫెన్సింగ్ టోర్నమె ంట్‌లో జెఎన్‌టియు యూన వర్శిటీ అనంతపురం తరుపున మహా రాష్ట్రలోని ఔరంగబాద్‌ల గల ఎంజిఎ యూనివర్శిటీలో ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు జరుగుతున్న జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు యం.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. తమ నైపుణ్యం, ప్రతిభను జాతీయ స్థాయిలో నిరూపించుకోవాల ని అన్నారు. కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. ఎంపికయిన విద్యార్థి కృష్ణను బాలాజీ వి ద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, ప్రిన్సిపాల్ డాక్టరు ఎం.సుబ్బారావు, విభాగాధిపతి సునీల్‌కుమార్, రాఘవే ంద్ర, వ్యాయామ అధ్యాపకుడు శత్రుజ్ఞ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఛైర్మన్ పల్లె కిషోర్

ప్రాణాలు కాపాడిన పోలీసులకు జిల్లా ఎస్పీ అభినందనలు

బుక్కరాయసముద్రం, డిశంబర్ 15 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని దేవరకొండ పైన ఆత్మహత్య చేసుకోవడానికి వచ్చిన కందుకూరు గ్రామ నివాసి రమేష్ బాబు తండ్రి లేట్ లక్ష్మీనారాయణ,దేవరకొండలోని పెద్ద గుండుమీదనుండి కిందకు దూకాడు వాటిని గమనించిన గుడి వాచ్‌మెన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బ్లూ కోడ్ పోలీసులు శ్రీనివాసులు, వీరనా రప్ప,వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బండరాళ్ళ మధ్య ఇరుకున్న రమేష్‌బాబును బయటకుతీసి 108 కు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసు కున్న జిల్లా ఎస్పీ కెకెఎన్ అంబురంజన్ ఐపిఎస్ పోలీసులను అభినంది ంచారు. ఎస్పీ చేతుల మీదుగా మొమెంటో క్యాష్ రివార్డ్‌లను పిసి హెచ్చ్ శ్రీనివాసులు, వాచ్‌జి డి. వీరనారప్పకు ఇవ్వడం జరిగింది.

పోలీసులకు మొమెంటోలను అందజేస్తున్న జిల్లా ఎస్పీ

చిన్నారిపై అత్యాచారం చేసిన వ్యక్తికి యావజ్జీవ శిక్ష

అనంతపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి

ఆరు సంవత్సరాల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి యావజ్జీవ శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఈ కేసులోని దర్యాప్తు అధికారి, స్పెషల్ పిపి, ప్రాపర్‌గా మానిటరింగ్ చేసిన డీఎస్పీ, సిఐ, ఎస్ఐ కోర్టు కానిస్టేబుల్‌లను ఎస్పీ అభినందించారు. 2020 సంవత్సరం గుమ్మగట్ట మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఆరు సంవత్సరాల చిన్నారిపై ప్రభాకర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై గుమ్మగట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి కళ్యాణదుర్గం డీఎస్పీ వెంకటరమణ దర్యాప్తు చేపట్టి సాక్ష్యులను విచారించారు. ఆ తార్వత ఛార్జిషీటు చేపట్టారు. ఫోక్సో కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ కేసులో అనంతపురం స్పెషల్ ఫోక్సో కోర్టు అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరిపారు. ప్రభాకర్ నేరం చేసినట్టు నిరూపితం కావడంతో అనంతపురం స్పెసల్ ఫోక్సో కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

చంద్రబాబును కలిసిన ఎంఎస్‌రాజు

శింగనమల, డిసెంబర్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు శుక్రవారం ఉండవల్లిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఎ స్సీ సెల్ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.

చంద్రబాబుకు పూల బొకేను అందిస్తున్న ఎంఎస్.రాజు

అమరజీవి పొట్టి శ్రీరాములు, వల్లభాయ్‌పటేల్ వర్ధంతి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు, శ్రీ సర్దార్‌వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకుని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జె.వరప్రసాద్‌రావు, వారిద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. జాతికి వారిద్దరు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమ ంలో సమగ్ర శిక్ష ఎఫ్ఏఓ హరిప్రియ సూపరింటెండెంట్ సునీల్‌కుమార్, సిఎంఓ గోపాల్, జిసిడిఓ మహేశ్వరి, ఏఎస్ఓ, గురుముని కృష్ణ, అసిస్టెంట్ ఏఎంఓ చంద్రమోహన్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బట్టి విక్రమార్కుడితో కలిసిన సాకే శైలజానాథ్

శింగనమల, డిసెంబర్ 15 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రిగా ఆర్థిక, విద్యుత్, ఇందన శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మల్లు బట్టి విక్రమార్కుడిని శుక్రవారం తెలంగాణ సచివాలయంలో ఏపి రాష్ట్ర కాంగ్రెస్ మాజీ పిసిసి అధ్యక్షులు డా. సాకే శైలజానాథ్ కలిసి పూల బొకే ను అందించిన హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు బండ్లప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదాగాంధీ, రామ్‌చరణ్‌యాదవ్, హర్షవర్ధన్‌రెడ్డి, యశ్వంత్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

టిఎస్ ఉప ముఖ్యమంత్రితో సాకే శైలజానాథ్

కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

అనంతపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి

అనారోగ్యంతో మృతి చెందిన తాడిపత్రి హెడ్ కానిస్టేబుల్ ఎన్.సుంకన్న మృతదేహానికి శుక్రవారం ప్రభుత్వ లాంఛనాలతో గనంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య నాగలక్ష్మి, కూతురు ఉన్నారు. తాడిపత్రిలో పట్టణంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్‌పాల్, మృతుని బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న పోలీసులు

అండర్-19 బిసిసిఐ కూచ్ బెహర్ ట్రోఫీ మ్యాచ్ ప్రారంభం - కె.మధు ఆచారి,సెక్రటరీ

టాస్ వేస్తున్న దృశ్యం

మ్యాచ్ జరుగుతున్న దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్,డిసెంబర్ 15,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ అనంతపురం క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్ర మరియు జార్ఖండ్ జట్ల మధ్య బీసిసిఐ అండర్-19 కూచ్ బెహన్ ట్రోఫి మ్యాచ్‌కు ప్రారంభమైంది.మ్యాచ్ రిఫరీ కల్నల్ సంజయ్ వర్మ,గజానంద్ వశిష్ట,రాజస్థాన్ నుండి అంపైర్ గౌతమ్ గవాంకర్,ముంబై నుండి అంపైర్ మరియు స్కోరర్లు టి.విజయ్,ఆర్.చైతన్య వీడియో విశ్లేషకుడు వి.చైతన్య నాగ్,జిఎన్ శ్రీనివాస రావు,ఎసిఎల్ఓ పికె సాగర్ చౌదరి మైదానాన్ని పరిశీలించి, ఆటను ప్రారంభించారు.డే వన్ స్టంప్ ఆంధ్ర టాస్ గెలచి బ్యాటింగ్ ఎంచుకుంది.90 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేశారు.నిశాంత్ 78,ఎస్‌కే ఎండి 65 పరుగులు చేశారు.వరుణ్ సింగ్ 2 వికెట్లు తీసుకున్నాడు. ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పిఎల్ ప్రకాష్‌రెడ్డి ప్రసిడెంట్ ఏడిసిఏ,కె.మధు ఆచారి సెక్రటరీ ఏడిసిఏ,భీమలింగారెడ్డితో పాటు జాయింట్ సెక్రటరీ షబ్బీర్ అహ్మద్, కోశాధికారి మరియు నిర్వహకులు హెచ్.రవికాంత్,హెచ్.అన్సార్ ఖాన్, ఆర్,కుమార్,ప్రవీణ్ కుమార్,నారాయణస్వామి తదితరులు మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఇంచార్జిలతో సమన్వయం చేసుకుంటున్నారు.

అంగన్‌వాడీల ఉద్యోగులకు తెలుగు తమ్ముళ్ల సంఘీభావం

శింగనమల, డిసెంబర్ 15 ప్రభాతవార్త

గత నాలుగు రోజుల నుంచి మండల కేంద్రంలోని తహశృల్దారు కార్యాలయం ఎదుట తమ సమస్యల పరిష్కారం కొరకు నిరసన దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు మద్దతుగా శుక్ర వారం శింగనమల టిడిపి నేతలు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని వారు కోరుతున్న డిమాండ్లన్ని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్, జడేజా, కోయగూర పెద్దన్న, ఎరిస్వామి, దాల్ వీరనారాయణ, అక్బర్, విజయ్, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల దీక్షలో తెలుగు తమ్ముళ్లు

సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెండు నెలల జీతాలు మంజూరు

- నేటి సాయంత్రం లోపు ఉద్యోగుల ఖాతాల్లో జమ

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులకు గత మూడునెలలుగా జీతాలు రాకపోవడంతో నవంబర్ 30వ తేది మూడు నెలలుగా జీతాల్లేవ్ అనే శీర్శికతో వార్త దినపత్రికలో కథనం ప్రచురితం అయింది. ఇందుకు ప్రభుత్వం స్పందించి సెప్టెంబర్,అక్టోబర్ రెండు నెలల జీతాలకు సంబందించిన బడ్జెట్‌ను ప్రభుత్వము ఈ నెల 14 న జిల్లా సమగ్ర శిక్షకు మంజూరు చేసింది. అధికారులు కూడా జీతాలు మంజూరు చేయడానికి వెంటనే చర్యలు తీసుకున్నారు. శనివారం సాయంత్రం లోపు రెండునెలల జీతాలు ఉద్యోగుల ఖాతాల్లో జమఅవుతాయని సమగ్ర శిక్ష అధికారులు తెలిపారు.

అనంతలో 17న డాక్టర్ అంకె శ్రీనివాస్ పుస్తకాల ఆవిష్కరణ సభ

అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు అధ్యాపకులు శ్రీనివాస్ అంకె పుస్తకాల ఆవిష్కరణ సభ ఈ నెల 17వ తేదిన ఉదయం 10 గంటలకు అనంతపురంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల కామర్స్ సెమినార్ హాల్‌లో జరుగుతుంది. ఎస్కేయూనివర్సిటీ తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగే ఈ సభలో ముఖ్య అతిథిగా అనంతపురం ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంపిఆర్ దివాకర్‌రెడ్డి, విశిష్ట అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణస్వామితోపాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రగతి, తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ హేమామాలిని, ప్రముఖ కవి వి.చంద్రశేఖర్‌శాస్త్రి, చరిత్రకారులు ఆచార్య నాగోలు కృష్ణారెడ్డి, సాహితీవేత్త కె.నాగేశ్వర చారి తదితరులు పాల్గొంటారిన నిర్వహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

అనంతలో తెదేపా జెండా ఎగరేద్దాం

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి - ముగిసిన విస్తృతస్థాయి సమావేశం

- పాల్గొన్న పరిశీలకులు రమణారెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

కార్యక్రమానికి హాజరైన టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరేద్దామని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. శుక్రవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వ హించారు. అర్బన్ పరిశీలకులు రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. ఈ నెల 20న విశాఖపట్నంలో నిర్వహించే యువగళం ముగింపు సభను పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. భవిష్య త్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో రాష్ట్రంలో అనంతపురం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఇందుకు గాను క్లస్టర్లు యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లను సమన్వయం చేసుకొని వెళ్లాలన్నారు. 277 బూతులలో 100శాతం ఎన్‌రోల్ మెంట్ ఉండాలని, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి గ్యారెంటీ కార్డులను అందజేయాలన్నారు. పనిచేయని బూత్ ఇన్‌చార్జ్‌లను పక్కన పెడతామన్నారు. పార్టీ లో కష్టపడే వారికే పదవులు వస్తాయని, త్వరలో నియోజకవర్గ అభ్యర్థులను ప్రకటిస్తారని, విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి గతంలో మనం చేసిన అంశాలను వివరించాలని పేర్కొన్నారు.

రాష్ట్రంలో అనంతపురం నియోజకవర్గం పటిష్టంగా ఉంది : రా ష్ట్రంలోనే అనంతపురం నియోజకవర్గం పార్టీ పటిష్టంగా ఉందని, పెద్ద మెజార్టీతో విజయం సాధజస్తామన్నారు. నియోజకవర్గం ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి కష్టపడి పని చేస్తున్నారని, అదే స్థాయిలో క్యాడర్ అంతా మరింత కష్టపడా లన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ.. ఇది బాబు షూరి టీ కార్యక్రమంలో అనంతపురం నియోజక వర్గం మొదటి ఐదు స్థానాల్లో ఉందని, రాష్ట్రంలోనే మొదటి స్థానం లో నిలపడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మారుతి కుమార్‌గౌడ్, సీనియర్ మైనార్టీ నాయకులు సాలార్ బాషా, తలారి ఆదినారాయణ, దాసరి శ్రీధర్, గాజుల అదెన్న, బంగినాగ, మార్కెట్ మహేష్, వన్నూర్, ముక్తి యార్, పోతుల లక్ష్మినరసింహులు, జేయం బాషా, గోపాల్‌గౌడ్, రాజా రావు, సురేంద్ర, వంకదారు వెంకటకృష్ణ, సైపుద్దీన్, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, గుర్రం నాగభూషణ, ఎస్ఎం బాషా, చెరకు తోట పవన్, సాకే వెంకటేష్, అజీజ్, మనోహర్, తెలుగు మహిళలు స్వప్న, విజయశ్రీరెడ్డి, బుల్లె శివబాల, సంగా తేజశ్విని, సరళ, దళవాయి రమాదేవి, శరీర, హసీనా, సుజాత, జానకి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

యేసుప్రభువు లోకరక్షకుడు పాపవిమోచన కొరకు ఆయన మనిషిగా జన్మించారు

జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన ఫ్రీ క్రిస్మస్ వేడుకలలో ప్రజాప్రతినిధులు

మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు

పాస్టర్లకు క్రిస్మస్‌కానుకలను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు.

ఫ్రీ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేస్తున్న,నాయకులు,పాస్టర్లు.

అనంతపురం రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

యేసుప్రభువులోకరక్షకుడుపాప వియోచన కొరకు దేవుడు మనిషిగా జన్మించడం జరిగిందని అదే విధంగా రాష్ట్రంలోని పాస్టర్ల సంక్షేమానికి సిఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేయడం జరుగుతుందని విప్ కాపు రామచంద్రరెడ్డి,రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,ఎమ్మెల్యే అనంత వెంకట రామి రెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి,మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ ఉమా ఎల్ఎంమో హన్‌రెడ్డి, నదీమ్, పైలానరసింహయ్య, నాయకులుఎర్రి స్వామి రెడ్డి,ధనుంజయయాదవ్,పామిడి వీరాంజినేయులు, జనార్దన్‌రెడ్డి, పేర్కొన్నారు. శుక్రవారం రాచానపల్లి పంచాయితీలో గల యేసు కృపా మందిరం లో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యారెడ్డివారి నాగ రాజు ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించగా పాస్టర్ నవీన్ కుమార్ ప్రార్థనతో ప్రారంబించగా పాస్టర్ లీనా డెబోరో ఆరాధన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా డా. కెవి. రఘునాథ్ డానియల్ నిర్వహి ంచారు. ఈసందర్బంగావారుమాట్లాడుతూయేసు ప్రభువు లోకరక్షకుడు లో కంలో చేయుపాపములు వియోచన కొరకు దేవుడు మనిషిగా పుట్టీ మాన వులు చేయు పాపములను భరించి మానవజాతికి రక్షణగా ఉండినిత్య జీవనం కలుగచేయటం జరుగుతుందన్నారు.ప్రతి సంవత్సరం క్రిస్మస్‌కు రెండు వారాలు ముందుగా ఫ్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం శుక్రవారం జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్య క్షులు నెహెమ్యారెడ్డివారి నాగరాజు ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషమన్నారు. ఈ వేడుకల సందర్భంగా రెండు వందల మంది పేద కుటుంబాలకు దుస్తులు, అదే విధంగా రెండు వందల మంది పాస్టర్లుకు దుస్తులతోపాటు నిత్యావసర సరుకులు రూ2వేలు నగదును అదే విధంగా రెండు వందల మంది పాస్టరమ్మలకు పట్టుచీరలు అందించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలోనిపేదప్రజలకు, పాస్టర్స్ కు, చర్చిలఅభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూజిల్లాపాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం ముందుకు పోతూసేవకార్యక్రమాలుచేయడం ఎంతో సంతోషదాయక మన్నారు. అనంతరం వారు అతిధులను సన్మానించి కేక్ కట్ చేసి ఆరువందల మంది పాస్టర్స్ కు, పాస్టరమ్మలకు, పేద ప్రజలకు దుస్తులు, క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బందెలరాజు, పరిశుద్ధరావు,, బెన్‌హర్ బాబు,పిటిసి సునీల్ కుమార్, పూజరిరామ్మోహన్, చెల్లాకిషోర్, అసోసియేషన్ ఉపా ధ్యాక్షులు పి. మార్క్, కార్యదర్శి జి. ఆర్, ఆనంద్, జాయింట్ కార్యదర్శి వి. మనష్షే, ట్రెజరర్‌కె. జీవన్‌బాబు, సభ్యులు ఎం. రూఫస్ కుమార్, శాంత వర్ధన్, జాషువా జహంగీర్, ఆర్. సుధా కర్, జిల్లాలోని వివిధ మండల నుంచి అధిక సంఖ్యలో పాస్టర్లు, పాస్టరమ్మలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను స్నేహ కేంద్రాలుగా తయారు చేయాలి

- పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనకు దిశా నిర్దేశం - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

నాయనపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

లేపాక్షి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను స్నేహ కేంద్రాలుగా తయారు చేసేందుకు అధికారులు కారా ్యచరణ ప్రణాళికలు పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పి మాధవరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ చేతన్, సబ్ కలెక్టర్ కార్తిక్, పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ, తదితరులు పరిశీలించారు. శ్రీసత్యసాయి జిల్లా నూతన జిల్లాగా ఏర్పడడంతో 2024లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్ల కోసం శుక్రవారం పలు పాఠశాలలను పరిశీలించారు. లేపాక్షి మండల పరిధి. లోని చోళసముద్రం, నాయనపల్లి క్రాస్‌లోని అంబేద్కర్ గురుకుల ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఇందులో భాగంగా డార్మెటరీ భవనం వివిధ తరగతి గదులను పరిశీలించారు. ప్రిన్సిపాల్ గదితో పాటు ప్రయోగ శాలను కూడా పరిశీలించారు. 6.4 వెడల్పు, 15.4 కలిగిన గదులన్నింటిని పరిశీ లించారు. రెవెన్యూ అధికారులు తయారు చేసిన మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏ ఒక్క ఓటరు కూడా పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ నడవరాదన్న ఉద్దేశ్యంతో ప్రణాళికను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల గదుల్లో మంచి వెలుతురు వచ్చే విధంగా అవకాశం వున్న కేంద్రాలను గుర్తించేందుకు జిల్లా వ్యాప్తంగా పలు కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించడం జరు గుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కింది అంతస్తు మొదటి అంతస్తు రెండవ అంతస్తులో గదులన్నింటిని పరిశీలించారు. ఈ సందర్బంగా తహశీల్దార్ బాబు, డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామిరెడ్డి, తదితర రెవె న్యూ అధికారులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. గోరంట్ల తహశీల్దార్ రంగనాయకులు, తహశీల్దార్ నాగరాజు, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో మూడు గ్రామాల సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, డిసెంబర్ 15 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న మూడు గ్రామాల ప్రజలకు ఏర్పడ్డ ఇబ్బందులు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చొరవతో సమస్య పరిష్కారమైంది. దుర్గం గ్రామాన్ని నార్పల పోలీస్‌స్టేషన్, పసులూరు, పి.కొత్తపల్లి గ్రామాలను బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్ పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మూడు గ్రామాలు దూరంగా ఉన్న ఇటు కలపల్లి పరిధిలో ఉండటం వల్ల ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జీఓ జారీ చేయడంతో ఆ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

పుట్టపర్తి మునిసిపాలిటీ పరిధిలో కర్ణాటక నాగేపల్లిలో ఎబినేజర్ చర్చిలో పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎఆర్‌డిఎస్‌పి విజయ్‌కుమార్, హిందూపురం నుండి రెవరెండ్ పాస్టర్ సజీవరాయ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిర్చ నిర్వహకులుఎమ్మెల్యేని పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానించారు. పెద్దఎత్తున భక్తులుతరలిరావడంతో చర్చి ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా రెవరెండ్ పాస్టర్ సంజీవరాయ భక్తులకు దైవ సందేశం అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఏసుక్రీస్తు జననం మానవాళి అంతటికీ శుభదినం అన్నారు. భక్తులు ఏసుచూపిన శాంతి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చర్చిలో ఆలపించిన భక్తిగీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ తుంగా ఓబుళపతి, నాయకులు మాధవ రెడ్డి, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి పలువురు క్రిష్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు ఎమ్మెల్యేల హాజరు


వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు అనంత, సిద్దారెడ్డి, తోపుదుర్తి తదితరులు

అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

.స్థానిక బళ్లారి రోడ్‌లోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్ర వారం రాప్తాడు ఈఓఆర్‌డి నర సింహారెడ్డి, హేమలత దంప తుల కుమార్తె లౌక్య, శరతసాయిరెడ్డి వివాహ వేడుకలు ఘన ంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యేలు అనంత వెంక టరా మిరెడ్డి, డాక్టర్ సిద్దారెడ్డి, తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి, వైసీపీ నాయకులు బి. ఎర్రిస్వామిరెడ్డి, రాజకీయ నాయకు లు, అధికారులు, సన్నిహితులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి ఏర్పాటు

- ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రాయదుర్గం కిష్టప్ప

- ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మండల ఎంపిపి నారాయణరెడ్డి, జడ్పీటీసి అశ్విని హరీష్

ఆలయ కమిటీ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

శ్రీ జోడు లాంగాల స్వామి మూల విరాట్

కూడేరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

కూడేరు మ ండలం స్థానిక మండల కేంద్రంఒలని మహా పుణ్య క్షేత్రమైన శ్రీజోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవస్థానంలో హిందూ దేవాలయం ధర్మదాయ సాంప్రదాయ ప్రకారం పాలకమండలి ఆలయ కమిటీ సభ్యులను చైర్మన్‌ను ఎన్నుకోవడం జరిగింది. గతంలో నాలుగు సంవత్సరాల నుంచి ఆలయ పాలక మండలి రద్దు కావడంతో ఆలయ అభివృద్ధికి నోచుకోక పోవడంతో కూడేరు మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన గత సంవత్సరం నుంచి దేవాదాయ శాఖ అధికారులతో సంప్రదించి కృషి చేయడం జరిగింది. ఎట్టకేలకు శుక్రవారం పాలక మండలి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి దేవాదాయ శాఖ అధికారులు బి.బాబు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపిపి నారాయణరెడ్డి, జడ్పిటిసి అశ్విని హరీష్ ఏడుగురు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా బోయ రాయదుర్గం కిష్టప్ప, ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులుగా టివి మెకానిక్ శంకర్‌రెడ్డి, పద్మావతి, లీలావతి అలివేలమ్మ, శీనా, భారతిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారు అందరూ శ్రీ సంగమేశ్వరస్వామి సేవలో అంకితమై ఎటువంటి అవినీతికి తావు లేకుండా స్వామి సేవకు అంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమానికి మండలం ఎం పిపి నారాయణరెడ్డి, జడ్పి టిసి అశ్విని హరీష్, ఎండోమెంట్ ఈఓ బాబు మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, స్థానిక ఎంపిటిసి భర్త మండల ప్రధాన కార్యదర్శి తోపుదుర్తి రామాంజినేయులు, మండల యూత్ కన్వీనర్ రాజశేఖర్, మండల జనరల్ సెక్రెటరీ ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్‌నాయక్, స్కూల్ కమిటీ చైర్మన్ రాయదుర్గం ఓబులపతి, శ్రీకాంత్‌గౌడ్, వార్డ్ మెంబర్ శీనానాయక్, మంజు నాథ్‌రెడ్డి, వేణుగౌడ్, అరకూరు సర్పంచు మంద రామాంజినేయులు, ఎర్రనాగప్ప, దేవరాజు, సంగప్ప, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్టీల్ ఫ్యాక్టరీలో ప్రమాదం

- 9 మందికి గాయాలు - ఒకరు మృతి - ఆలస్యంగా వెలుగులోకి ఘటన

- దుర్ఘటనను దాచిపెట్టిన యాజమాన్యం

ప్రమాదం జరిగిన ఫ్యాక్టరీ ఇదే

హిందూపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

హిందూపురం తూముకుంట పారిశ్రామికవాడలో ఒక స్టీల్ ఫ్యాక్టరీలో జరిగిన దుర్ఘటనలో 9 మంది ఉత్తర భారతదేశం నుండి వచ్చిన వలస కార్మికులు తీవ్రంగా గాయపడగా అందులో ఒకరు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మంగళవారం జరిగిన ఈ సంఘటనను ఫ్యాక్టరీ యాజమాన్యం బయటకు పోకుండా దాచిపెట్టింది. బాధితులను కర్ణాటకలోని గౌరిబిదనూర్, బెంగుళూరు ప్రాంతాలకు తరలించింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సమాచారం మేరకు గోళ్లాపురం పారిశ్రామికవాడలోని ఏ ఒన్ ఇస్పాట్ అను స్టీల్ పరి శ్రమలో పనిచేస్తున్న ఉత్తర భారతదేశానికి చెందిన వలస కార్మికులు మంగళవారం రాత్రి సమయంలో విధి నిర్వహణలో వున్న కార్మికులు గాయపడ్డారు. అందులో నలుగురు గౌరిబిదనూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. మరో ఐదుగురు బెంగు ళూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం ఉదయం బీహార్‌కు చెందిన శివనాథ్ (మెల్టర్) అనే కార్మికుడు మృతి చెందడం జరిగింది. ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తోటి కార్మికులు పరిశ్రమను శుక్రవారం బంద్ చేశారు. చికిత్స పొందుతున్న మరో ఇద్దరి పరిస్థితి విషమంగా వుందని తెలిసింది.

థ్యాంకూ అనంతన్న - ఎమ్మెల్యే అనంతను సన్మానించిన మైనార్టీ నేతలు

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

వైసీపీ మైనార్టీ రాష్ట్ర కమిటీలో తమకు సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని మైనార్టీ నేతలు సత్కరించారు. మైనార్టీ విభాగం రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా మునీరా రాష్ట్ర అధికార ప్రతినిధిగా గుల్జార్‌పేట ఖాజాకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని తన నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలో తమకు సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే అనంతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యే చేతులమీదుగా కేక్‌కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మునీరా, అధికార ప్రతినిధి ఖాజాలు మాట్లాడుతూ.. మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వంలోనే సముచిత స్థానం లభిస్తోందన్నారు. పార్టీ తమపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో పని చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీ పీ విజయం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్ర మంలో నగర మేయర్ వసీం, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపు ల్లా బేగ్, జిల్లా వక్స్ బోర్డు అధ్యక్షులు రిజ్వాన్, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ ్యక్షులు కొర్రపా డు హుస్సేన్‌పీరా, మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, నగరా ధ్యక్షులు కృష్ణవేణితోపాటు పలువురు మైనార్టీ నేతలు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి భూమి పూజ

కదిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని బంజారా హిల్స్ కాలనీలో శుక్రవారం ఎంపి నిధులతో సిమెంట్, కాంక్రీట్ పనులకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మ ఆట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో బంజారా సంఘంకు స్థలాన్ని కేటాయించుకున్నామని, అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 14 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. వచ్చే రోజుల్లో మరిన్ని భవన నిర్మాణ పనులు చేపట్టి వారి అభివృద్ధికి తో డ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం కమిటీ సభ్యులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బృగుతీర్థ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

బృగుతీర్థ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలో శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం బృగుతీర్థ పను లను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్దారెడ్డి పరిశీలి ంచారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోనేరు పనులను త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పనుల నాణ్యత లో రాజీ పండకుండా త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

కదిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోస్టర్లను శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే డా. పివి. సిద్దారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే భూమిపూజ

భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సర్కిల్‌లో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర ్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యా లవాడ నరసింహారెడ్డి విగ్రహ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భూమిపూజ చేశారు. అదేవిధంగా రెడ్డి సంక్షే మ సంఘం నూతన క్యాలెం డర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురంలో శుక్రవారం జరిగిన ఓ వివాహ వేడుకకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యేతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవారి క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీవారి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, కమిటీ సభ్యులు, అధికారులు

కదిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవరాం ఆలయ ఆవరణంలో ఎమ్మెల్యే డా. పివి. సిద్దారెడ్డి ఆవిష్కరించారు. అంతకు ముందు శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, ఈఓ శ్రీనివాసులురెడ్డి, అర్చకులు కమిటీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడు శివరామిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

శివరామిరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

వైసిపి నాయకుడు చింతలాయపల్లి శివరామిరెడ్డిని శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. శివరామిరెడ్డి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరగడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పట్టణంలోని శివరామిరెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితు లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాం క్షించారు.

రేకుల షెడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.5 లక్షల విరాళం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలంలోని శ్రీఅశ్వత్థం పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీచక్ర భీమలింగేశ్వరస్వామి ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న రేకుల షెడ్ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 5 లక్షల రూపాయల విరాళాన్ని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులురెడ్డికి అందచేశారు.

భూ పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

భూ పట్టాలను అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండల కేంద్రంలోని విఎల్ఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన భూ పంపిణీ కార్యక్ర మంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా పెద్దప ప్పూరు, పెద్దవడుగూరు, తాడిపత్రి మండ లాలకు చెందిన దాదాపు 162 మందికి 20 2.22 ఎకరాలకు సంబంధించి భూ పట్టాలను ఎమ్మెల్యే వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.